




# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 184

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శుక్రవారం 1 డిసెంబరు 2023


## అర్హులైన ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వం అందించే పథకాల ప్రయోజనాలు పొందేలా కృషి చేయాలి

● రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్








**మచిలీపట్నం (సుల్తానగరం),కలంకౌంటర్ :** అర్హులైన ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేలా కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అన్నారు. వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం గురువారం బందరు మండలం సుల్తానగరం గ్రామం సుమ కన్వెన్షన్ లో జిల్లా అధికార యంత్రాంగం ఎంతో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత కేంద్ర సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు వికసిత్ భారత్ సంకల్పయాత్ర డిజిటల్ ప్రచార వాహనానికి రాష్ట్ర గవర్నర్ పచ్చ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, పిఎం కిసాన్ సమ్మాన్ నిధి, పియం ప్రణాం పథకాల అమలుపై అవగాహన కల్పించేందుకు సంబంధిత శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలు రాష్ట్ర గవర్నర్ జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డ్రోన్ ఫ్లై ద్వారా నానో ఎరువులు, పురుగు మందులు పంటలపై పిచికారి చేసే విధానం గవర్నర్కు వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలు, వాటి ప్రయోజనాలు అర్హులైన ప్రజలందరికీ చేరవేయడం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు ప్రజా సంఘాలు ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. అర్హులై వుండి ఇంకా కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందని ప్రజలు ముఖ్యంగా దుర్బలమైన ప్రజల పట్ల ప్రత్యేక దృష్టి సారించి పూర్తి స్థాయిలో అందరూ వినియోగించుకునేలా

- 2లో

## అవుకు రెండో టన్నెల్‌ను ప్రారంభించిన సీఎం జగన్

● అవుకు రెండో టన్నెల్‌ను జాతికి అంకితం చేసిన సీఎం





**నంద్యాల జిల్లా,కలంకౌంటర్ :** దుర్భిక్ష రాయలసీమ, నెల్లూరు జిల్లాల్లో సాగునీటిని పారించి సుభిక్షం చేసే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో అడుగు ముందుకేశారు. గాలేరు – నగరిలో అంతర్భాగమైన అవుకు రెండో టన్నెల్‌ను సీఎం జగన్ గురువారం జాతికి అంకితం చేశారు. తద్వారా ప్రస్తుత డిజైన్ మేరకు గాలేరు – నగరి వరద కాలువ ద్వారా 20 వేల క్యూసెక్కులను తరలించేందుకు మార్గం సుగమం చేశారు. అవుకు సొరంగాల పనులకు వైఎస్సార్ హయాంలో రూ.340.53 కోట్లు వెచ్చించి సింహభాగం పూర్తి చేయగా 2014 – 19 మధ్య చంద్రబాబు సర్కారు రూ.81.55 కోట్లు మాత్రమే వ్యయం చేసి ఫాల్ట్ జోన్‌లో పనులు చేయకుండా చేతులెత్తేసింది. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రూ.145.86 కోట్లు ఖర్చు చేసి టన్నెల్ 2 పనులను దిగ్విజయంగా పూర్తి చేశారు. మరోవైపు టన్నెల్ 3 పనుల కోసం ఇప్పటివరకు మరో రూ.934 కోట్లు వెచ్చించి దాదాపు తుదిదశకు తెచ్చారు. అవుకు వద్ద చేపట్టిన మూడో సొరంగం పనులు పూర్తయ్యే దశకు చేరుకున్నాయి. మొత్తం 5.801 కి.మీ. పొడవైన మూడో టన్నెల్‌లో ఇప్పటికే 4.526 కి.మీ. పొడవైన పనులను పూర్తి చేయడం గమనార్హం. ఇక కేవలం 1.275 కి.మీ పనులు మాత్రమే మిగిలాయి. మొత్తం మూడు టన్నెళ్ల కోసం ఇప్పటిదాకా రూ.1,501.94 కోట్లు వ్యయం చేయగా వీటి ద్వారా 30 వేల క్యూసెక్కుల నీటిని తరలించే వెసులుబాటు కలగనుంది. పెన్నా డెల్టాకు జీవనాడులైన నెల్లూరు, సంగం బ్యారేజ్‌లను ఇప్పటికే పూర్తి చేసి గతేడాది సెప్టెంబరు 6న జాతికి అంకితం చేయగా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పశ్చిమ మండలాలకు తాగు, సాగునీటిని అందించే లక్ష్యంతో హంద్రీ–నీవా నుంచి 77 చెరువులను నింపే ఎత్తిపోతలను పూర్తి చేసి సెప్టెంబరు 19న సీఎం జగన్ జాతికి అంకితం చేసిన విషయం తెలిసిందే.

**2.60 లక్షలకు సాగునీరు.. 20 లక్షల మందికి తాగునీరు :** శ్రీశైలానికి వరద వచ్చే సమయంలో రోజుకు 20 వేల క్యూసెక్కుల చొప్పున 30 రోజుల్లో 38 టీఎంసీలను తరలించి ఉమ్మడి కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో 2.60 లక్షల ఎకరాలకు సాగునీరు, 640 గ్రామాల్లో 20 లక్షల మందికి తాగునీటిని అందించే దివంగత వైఎస్సార్ 2005లో గాలేరు%--%నగరి సుజల స్రవంతిని చేపట్టారు. గోరకల్లు రిజర్వాయర్ నుంచి 20 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో 57.7 కి.మీ. పొడవున వరద కాలువ, దీనికి కొనసాగింపుగా అవుకు రిజర్వాయర్ వద్ద కొండలో 5.7 కి.మీ. పొడవున 16 మీటర్ల వ్యాసంతో ఒక సొరంగం తవ్వకం పనులు చేపట్టారు. మట్టి పొరలు బలహీనంగా ఉన్నందున పెద్ద సొరంగం తవ్వితే కుప్పకూలే ప్రమాదం ఉందని కేంద్ర భూగర్భ శాస్త్రవేత్తలు నాడు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీంతో ఒక సొరంగం స్థానంలో 11 మీటర్ల వ్యాసంతో 5.7 కి.మీ. పొడవున, పది వేల క్యూసెక్కుల సామర్థ్యంతో రెండు చిన్న సొరంగాల తవ్వకం పనులు చేపట్టారు. వైఎస్సార్ హయాంలోనే వరద కాలువ తవ్వకంతోపాటు రెండు సొరంగాలలో చాలా వరకు పనులు పూర్తయ్యాయి.







# స్వామి వారికి విరాళం



**మోపిదేవి,కలంకౌంటర్ :** కృష్ణా జిల్లా మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి కానూరు విజయవాడ వాస్తవ్యులు ఎన్ నాగేశ్వరరావు శ్రీ స్వామివారి శాశ్వత అన్నదానం పథక మునకు 51,116/- రూపాయలు స్వామివారికి విరాళంగా దేవస్థానం ఆలయ సహాయ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి నల్లం సూర్య చక్రధరరావు కి అందజేసారు దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ మర్యాదలతో సత్కరించారు.

# విరాళం



**మోపిదేవి,కలంకౌంటర్ :** కృష్ణా జిల్లా మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి విశాఖపట్నం వాస్తవ్యులు టి.శ్రీనివాసరావు శ్రీ స్వామివారి శాశ్వత అన్నదానం పథకమునకు 1,00, 000/- రూపాయలు స్వామివారికి విరాళంగా దేవస్థానం ఆలయ సహాయ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి నల్లం సూర్య చక్రధరరావుకి అందజేసారు దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ మర్యాదలతో సత్కరించారు.

# జనసేన లో చేరికలు




**గుంటూరు,కలంకౌంటర్ :** తూర్పు నియోజకవర్గంలో నగర కార్యదర్శి గాదె లక్ష్మణరావు ఆధ్వర్యంలో 1వ. డివిజన్ నుంచి జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి రిటైర్డ్ ఎంప్లాయిస్ జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం నగర జనసేన పార్టీ అధ్యక్షులు గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త నేరెళ్ల సురేష్ సమక్షంలో వారందరూ పార్టీలో చేరారు.వీరందరికీ సురేష్ చేతుల మీదుగా పార్టీ కండవా కప్పి పార్టీలోకి సగర్వంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగర ఉపాధ్యక్షులు శ్రీ చింత రేణుక రాజు గారు, నగర కార్యదర్శి గాదె లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడలకు కేర్ విద్యార్థి ఎంపిక



**పిట్టలవాని పాలెం(బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** జాతీయ స్థాయిలో క్రీడలకు పిట్టలవానిపాలెం లోని కేర్ విద్యాసంస్థల నుంచి ఎంపిక కాబడ్డారుఅని కళాశాల ప్రిన్సిపాల్ పిఎల్వి రమణమూర్తి తెలియజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 26 నుండి 28 వరకు నరసరావుపేటలో సబ్ జూనియర్ విభాగంలో 33 వ కోకో క్రీడల్లో పాఠశాల విద్యార్థి పాల్గొన్నారు అన్నారు. ఉమ్మడి ప్రకాశం బాపట్ల జిల్లాలో తరపున తమ పాఠశాలకు చెందిన పేరం వెంకటేశ్వర్లు అనే విద్యార్థి పాల్గొని కోకో క్రీడలో రాణించారు అన్నారు.క్రీడలలో ప్రతిభ చూపిన వెంకటేశ్వర్లు డిసెంబర్ 13 కర్ణాటకలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. తమ పాఠశాలలో చదువుకే కాకుండా క్రీడలకు కూడా ఎంతో ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఏ రంగంలో రాణించాలన్న విద్యార్థులు కృషి పట్టుదల ఎంతో అవసరం అన్నారు .గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులకు తగిన విధంగా విద్యాబోధన చేస్తూ క్రీడారంగంలో కూడా వారి ఉన్నతకి సహకారం అందిస్తున్నామన్నారు. ఒక గ్రామీణ ప్రాంత విద్యార్థి జాతీయ స్థాయిలో ఎంపిక కావటం తమ పాఠశాలకే గర్వకారణం అన్నారు. అనంతరం విద్యార్థిని విద్యా సంస్థల చైర్మన్ రాధాకృష్ణ ప్రిన్సిపాల్ రమణ మూర్తి అభినందించారు .ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యనారాయణ ,కాశితదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులుగా ముడియం రమణ



**అనంతపురం,కలంకౌంటర్ :** ఆర్యవైశ్య టీజీ కళ్యాణమండపం నందు టీజీ వెంకటేష్, జయంతి వెంకటేశ్వర్లు సంయుక్తంగా ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రప్రదేశ్ కార్యవర్గ సభ్యులుగా ముడియం రమణని నియమించారు వీరు పదవీకాలం రెండు సంవత్సరాలు.ముడియం రమణ గతంలో రాష్ట్ర వాసవి సేవా నందు ఉపాధ్యక్షులు, కార్యదర్శిగా సమర్థవంతంగా తన పదవీ కాలాన్ని నిర్వహించారు వారి సేవలను గుర్తించి రమణ రాష్ట్ర కార్యవర్గంలో కార్యవర్గ సభ్యులుగా చోటు కల్పించారు.వీరిని జిల్లాలో ఆర్యవైశ్య ప్రముఖులు అభినందించారు.

# అర్హులైన ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వం అందించే పథకాల ప్రయోజనాలు పొందేలా కృషి చేయాలి

● రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్

చూదాలన్నారు. అంతకు మునుపు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర పథకాల అమలులో ప్రజల సంతృప్తిని సాధించడానికి, వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్న ముఖ్య ఉద్దేశంతో దేశవ్యాప్తంగా అన్ని పంచాయతీలు, నగర పంచాయతీలు, పట్టణ, స్థానిక సంస్థల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు శ్రీకారం చుట్టారన్నారు.నవంబర్ 25 తేదీ నుండి జనవరి 26 వరకు జిల్లాలోని 491 గ్రామాల్లో 60 రోజుల్లో మచిలీపట్నం నగరపాలక సంస్థతోపాటు గుడివాడ పెడన వుయ్యూరు తాడిగడప మున్సిపాలిటీలతోపాటు ఉయ్యూరు నగర పంచాయతీలో మొత్తం 11 ప్రదేశాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్రను జిల్లాకు కేటాయించిన 5 ప్రచార వాహనాల ద్వారా కార్యక్రమాల నిర్వహించేలా షెడ్యూలు రూట్ మ్యాప్ రూపొందించామన్నారు. కార్యక్రమాల నిర్వహణకు జిల్లా మండల గ్రామ స్థాయిలో అన్ని శాఖల అధికారులతో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 17 కేంద్ర పథకాల ద్వారా లబ్ధి పొందిన వివరాలు కలెక్టర్ తెలియజేశారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎం వి ఎస్ నాగిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న పథకాలు మారుమూల గ్రామాల ప్రజలకు చేరేలా వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రచార వాహనాలు ద్వారా కృషి చేయాలన్నారు రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయాల శాఖ కార్యదర్శి జి లక్ష్మీశ కేంద్ర పథకాల అమలు వివరించారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు..**పర్యావరణహిత సేద్యాన్ని చేయడం ద్వారా భూమాతను ఎలా పరిరక్షించుకోవాలో బాలాజీ విద్యాలయం విద్యార్థినులు చక్కటి గేయ నృత్య ప్రదర్శన ద్వారా చైతన్య పరిచారు. కళాజాత బృందం కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రదర్శించిన బుర్రకథ కళారూపం అందరినీ ఆకట్టుకుంది. తొలుత బాలాజీ విద్యాలయం, లిటిల్ ఫ్లవర్ పాఠశాలల విద్యార్థినులు కూచిపూడి నృత్య సంప్రదాయంలో స్వాగత గేయ నృత్య ప్రదర్శనతో రాష్ట్ర గవర్నర్, ఆహూతులకు స్వాగతం పలికారు.

**లబ్ధిదారుల అభిప్రాయాలు..** ఎస్ ఎస్ గొల్లపాలెం గ్రామానికి చెందిన రమేష్ బాబు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద 6000 రూపాయలు మూడు విడతల్లో పొందినట్లు, ఈ మొత్తాన్ని పంట సాగు పెట్టుబడిగా వినియోగించుకున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. గూడూరు మండలం మల్లవోలు గ్రామానికి చెందిన పంచకర్ల నరసింహారావు తన తండ్రి కాలంలో తాటాకు ఇల్లు ఉండేదని పీఎంఏవై పథకం కింద 1.80 లక్షల రూపాయలు పూర్తి సబ్సిడీ లబ్ధి పొందానని, పక్కా ఇల్లు నిర్మించుకున్నట్లు తెలిపారు.తమకు ఈ సౌకర్యం కల్పించిన ప్రధాన మంత్రికి జీవితాంతం రుణపడి ఉంటాం. స్థానిక భాస్కరపురంకు చెందిన కీర్తి శాంతి అంగన్వాడీ కేంద్రం ద్వారా పోషకాహారం తీసుకున్నట్లు, ఆరోగ్యంగా డెలివరీ అయ్యానని, తన పాపకు ప్రస్తుతం మూడు సంవత్సరాల వయస్సు అని, అంగన్వాడి ప్రీ స్కూల్లో చేర్పించినట్లు ప్రభుత్వం గర్భవతులకు, బాలింతలకు, శిశువులకు పోషకాహారం అందించే పథకం ద్వారా ప్రయోజనం పొందినట్లు తెలిపారు. రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా కేవలం సంప్రదాయ జీవన ఎరువులు వినియోగించి మంచి దిగుబడులు సాధిస్తున్న ఆదర్శ రైతు గణేశన రమేష్ బాబు( సుల్తానగరం)ను, స్వయం ఉపాధి కల్పించడంలో గుడివాడకు చెందిన ఆదర్శ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తోట మునెమ్మను, జలజీవన్ మిషన్ క్రింద బంటుమిల్లి మండలం మలపరాజు గూడెం గ్రామంలో స్వచ్ఛమైన తాగునీటితో నూరు శాతం కుళాయి కనెక్షన్లు అందించినందుకు గ్రామ సర్పంచ్ దూసనపూడి అవతారం కు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా వె-ంమెంటోలు అందించారు. తొలుత సమావేశంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రతిజ్ఞ చేయించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వివిధ రాష్ట్రాలలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం అమలు గురించి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారం వీక్షించారు. జిల్లా పరిషత్ సీఈవో జ్యోతి బసు వందన సమర్పణ గావించారు. జిల్లా ఎస్పీ పి జాషువా, డి ఆర్ ఓ పెద్ది రోజా, డి పివో నాగేశ్వర్ నాయక్, ఆర్డీవోలు ఎం వాణి, పద్మావతి, డ్వామా, డియార్డియే పిడిలు జి వి సూర్యనారాయణ , పి ఎస్.ఆర్ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు కార్యక్రమ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, కేడీసీసీ బ్యాంక్ చైర్ పర్సన్ తాతినేని పద్మావతి, నగర మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు శీలం భారతి, మాడపాటి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నను ముఖ్యమంత్రి...భూమన అభినయ్ ని ఎమ్మెల్యే గా ఆశీర్వదించండి

● నగర మేయర్ డాక్టర్ శిరీష





**తిరుపతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో 27డివిజన్ లో గురువారం మధ్యాహ్నం తాతయ్య గుంట గంగమ్మ గుడి సమీపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ జగనన్న ప్రతి కుటుంబానికి అండగా నిలిచారని, అందువల్ల మనమంతా మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రి ని చేసుకుందామని పిలుపు నిచ్చారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన వెంటనే ప్రతి కుటుంబానికి ఇప్పుడున్న దానికంటే మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని పునరుద్ఘాటించారు. తిరుపతిని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి , నగర డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ ఎంతో అభివృద్ధి చేశారన్నారు. దేశం లోనే ఓ ఆదర్శ నగరంగా తిరుపతి అభివృద్ధి చెందిందన్నారు. నగరంలో 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు, ఫ్రీ లెఫ్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న 27 వ డివిజన్ లో నాలుగున్నరేళ్ల వ్యవధిలోనే 16 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. శ్రీతాతయ్య గుంట గంగమ్మ గుడి నుండి గ్రూప్ థియేటర్ పోవాలంటే ఎంత ఇబ్బందో అందరికీ తెలిసిందేనని, ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మాస్టర్ ప్లాన్ రోడ్డును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ వాసు యాదవ్, తులసి యాదవ్, భరణి యాదవ్, చింతా రమేష్, మద్దాలి శేఖర్, మునిశేఖర్, గోపాల్ రెడ్డి, గీతా యాదవ్, అరుణ్ యాదవ్, వెంకటముని, హేమ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రమాదరహితంగా వాహనాలను నడపండి - ఎన్ వి ఐ షేక్ మహమ్మద్ రఫీ

**కందుకూరు,కలంకౌంటర్ :** ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రమాద రహితంగా వాహనాలను నడపండి అని కందుకూరు ఎం వి ఐ షేక్ మహమ్మద్ రఫీ యువతకు పిలుపునిచ్చారు. నెల్లూరు ఉపరవాణా కమిషనరు బి చందర్ ఆదేశముల మేరకు గురువారం బి. ఆర్ ఆక్స్ఫర్డ్ జూనియర్ కళాశాల నందు రహదారి భద్రత పై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం వి ఐ రఫీ మాట్లాడుతూ విద్యార్థి దశనుండే ట్రాఫిక్ నియమ నిబంధనలగురించి అందరికి అవగాహన ఉండాలని, అదేవిధముగా రహదారి భద్రత గురించి అందరు తెలుసుకొని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదరహితముగా వాహనములను నడుపవలెనని తెలియచేసారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మానవతా దృక్పదంతో తమవంతు సహాయము చేయాలని, ప్రతి ఒక్కరు రహదారి భద్రతలను పాటిస్తూ ప్రమాదముల బారినపడకుండా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మట్ ధరించి వాహనము నడుపవలెనని తెలియచేసారు. అదేవిధంగా వర్షాకాలం కావడం వలన వాగులు వంకలు ప్రమాదకరంగా ప్రవహిస్తూ ఉంటాయి కావునా ప్రతి ఒక్క వాహనదారునికి విజ్ఞప్తి ఏమనగా నీటి ప్రవాహము తగిన తరువాత మాత్రమే ప్రయాణము కొనసాగించవలెనని లేనిచో అనవసరముగా ప్రాణహాని జరుగునని అదేవిధముగా స్కూల్ ,కాలేజీ బస్సులు నడుపు డ్రైవర్లు జాగ్రత్తగా



వాహనమును నడిపి స్కూల్ ,కాలేజీ విద్యార్థిని విద్యార్థులను వారి వారి గమ్యస్థానములకు సురక్షితంగా చేర్చవలెనని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో రహదారి భద్రత పట్ల కూడా అవగాహన అంతే ముఖ్యమని, మనము వాహనమును నడుపునపుడు మన భద్రత ఎంత ముఖ్యమో అదేవిధముగా ఎదుటివారి భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదములు జరుగకుండా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రమాద రహితంగా వాహనములు నడుపవలెనని తెలియచేసారు.

# నూతన వ్యాపారాన్ని ప్రారంభించిన ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు

● వ్యాపార రంగాలలోకి వస్తున్న మాజీ సైనికులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరుతున్నా.....బాపట్ల జిల్లా మాజీ సైనికుల అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు..

**బాపట్ల,కలంకౌంటర్ :** పట్టణంలోని నరాల శెట్టివారిపాలెం కొత్త కోర్టు వెనక పెయింటర్స్ కాలనీ దగ్గరలో మాజీ సైనికుడు గంపాల వెంకట సుబ్బారెడ్డి తన సొంత నివాసంలో ఏర్పాటు చేసిన వెంకట శారీ హౌస్ & లేడీస్ ఐటమ్స్ అనే నూతన షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొని శుభాకాంక్షలు తెలియ జేసిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ స్వయం ఉపాధి కోసం మాజీ సైనికులు వ్యాపార రంగాలలో కి రావటం స్వాగతించ దగిన విషయం అని తెలియ జేశారు. దేశ రక్షణ లో సేవ చేసిన మాజీ సైనికులు నిజాయితీగా వ్యాపారం చేస్తారు కనుక ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ఎంపీటీసీ తాండ్ర కోరారు. మహిళలకు సంబంధించిన ప్రతి వస్తువు సరసమైన ధరలలో అందుబాటులో ఉంటాయి కనుక బాపట్ల పట్టణం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని తెలియ జేశారు. కార్యక్రమంలో మాజీ సైనికుడు జెడ్పీటీసీ పిట్లా వేణుగోపాల్ రెడ్డి,



అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు సుంకర శేషగిరి రావు, అసోసియేషన్ సలహా దారులు అల్లావుద్దీన్, చంద్ర మోహన్, కృష్ణా రావు, కే ఆంజనేయులు, షేక్ కరీముల్లా, డి వెంకటేశ్వర్లు, పసుపులేటి ప్రసాద్, తాండవయ్య, అక్కల తిరుపతమ్మ, అడే రాఘవా దేవి, దాసరి ఝాన్సి చంద్ర శేకర్ తదితర మాజీ సైనికులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులతో సిఎస్ సమీక్ష

**విజయవాడ,కలంకౌంటర్ :** కడప జిల్లా తుమ్మలపల్లి గ్రామంలో యురేనియం ప్లాంట్ కు సంబంధించిన అంశాలపై గురువారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహార్ రెడ్డి యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సియండి డా.సికె అశనాని తో పాటు ఇతర అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహార్ రెడ్డి సమీక్షించారు. ఈసమావేశంలో రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్, పరిశ్రమల శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్, ఆర్థికశాఖ కార్యదర్శి డా.ఎన్.గుల్జార్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి బి.శ్రీధర్,జాయింట్ చీఫ్ ఇన్విరాన్మెంటల్ ఇంజనీరు కె. శ్రీరామూర్తి తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే వీడియో లింక్ ద్వారా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన యం.టి. కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప అన్న ప్రసాద భవనానికి రూ 1,01,116/-లు విరాళం అందజేసిన నల్లబోతుల మురళి



**కందుకూరు,కలంకౌంటర్ :** కనిగిరి రోడ్ లో ఉన్న "శ్రీ అయ్యప్ప స్వామి" గుడి వెనక భాగంలో నూతనంగా నిర్మిస్తున్న అన్న ప్రసాద వితరణ భవనముకు పట్టణంలోని నాంచారమ్మ కాలనీ వాస్తవ్యులు నల్లబోతుల.మురళి ధర్మపత్ని విజయలక్ష్మి వారి కుమారుడు నల్లబోతుల. ప్రసాద్ కోడలు మాధవి అన్నప్రసాద వితరణ భవన నిర్మాణం కొరకు రూ1,01,116/- విరాళము అందించినారు. సందర్భంగా మురళి మాట్లాడుతూ అయ్యప్ప సేవా సంఘం లో సభ్యులు కావడం తన అదృష్టం అని అన్నారు. అలాంటి మంచి కార్యక్రమాలకు తన వంతు ఉడకా భక్తి సహాయంగా ఈరోజు విరాళాన్ని అందజేశానని తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో శ్రీ అయ్యప్ప సేవా సంఘం కమిటీ సభ్యులు K.s.వెంకటేశ్వర్లు(గురుస్వామి) ఇస్కాల.వెంకట నరసింహ, మాదాలవెంకటేశ్వర్లు, కాటా. చెంచురామయ్య, దాసరి.శ్రీనివాసులు, ఉన్నం.వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంజిబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన... పలువురు ప్రముఖులు



**బాపట్ల,కలంకౌంటర్ :** బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంట అంజిబాబు పుట్టినరోజు సందర్భంగా, బాపట్ల పటేల్ నగర్ లోని వారి నివాసంలో దుశ్యాలువా పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్, వైసిపి నాయకులు ములిపిరి నాగరాజు, ప్రముఖ బిల్డర్ గంట నవీన్, బాపట్ల శ్రీ ఆంజనేయ శ్రీదేవి భూదేవి గోల్డెన్ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్స్ సమ్మెట బాబురెడ్డి, ఆంజనేయ రెడ్డి, తదితరులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. గంట అంజి బాబు మాట్లాడుతూ నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ నా ధన్యవాదాలు అని అన్నారు.

# రేణిగుంట చేరుకున్న చంద్రబాబు... ఎయిర్ పోర్టులో ఘనస్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు



**తిరుమల,కలంకౌంటర్ :** టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు తిరుమల శ్రీవారి దర్శనం నిమిత్తం ఈ సాయంత్రం రేణిగుంట చేరుకున్నారు. హైదరాబాద్ నుంచి చంద్రబాబు ప్రత్యేక విమానంలో వచ్చారు. రేణిగుంట ఎయిర్ పోర్టు వద్ద చంద్రబాబుకు టీడీపీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. టీడీపీ అధినేత రాకతో విమానాశ్రయం వద్ద భారీ కోలాహలం నెలకొంది. టీడీపీ నేతలు, కార్యకర్తలు నినాదాలతో హెూరెత్తించారు. చంద్రబాబు పార్టీ శ్రేణులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. చంద్రబాబు రోడ్డు మార్గం ద్వారా తిరుమల చేరుకోనున్నారు. ఈ రాత్రికి తిరుమలలో బస చేసి, రేపు ఉదయం వెంకటేశ్వరస్వామి దర్శనం చేసుకోనున్నారు. అనంతరం రేణిగుంట ఎయిర్ పోర్టుకు చేరుకుని విజయవాడ పయనం కానున్నారు.

## మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు పోలీస్ శాఖ అండగా నిలుస్తుంది - ఎస్పీ మలిక గర్గ్



**ఒంగోలు,కలంకౌంటర్ :** కొనకనమిట్ల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ గుండె పోటుతో మరణించిన షేక్ అస్సాం సాహెబ్(ASI-1670) భార్య షకీలా కి యాక్సిస్ బ్యాంకు అందించిన రూ.5,00,000/- చెక్కును గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అందచేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మలికగర్గ్ వారి కుటుంబం యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మరణించిన పోలీస్ సిబ్బంది పోలీస్ శాఖలో లేనప్పటికీ వారి కుటుంబ సభ్యులైన మీరంతా పోలీస్ శాఖలో భాగమని, వారికి ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని బెనిఫిట్స్ లను త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏదైనా సమస్య ఉన్న నేరుగా తనను కలవవచ్చని, పోలీసు శాఖ వారికి అండగా నిలుస్తుందని ఎస్పీ వారికి భరోసా కల్పించారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ చనిపోయిన పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమంకు అన్ని చర్యలు తీసుకొని వారికి అన్నీ విధాల అండగా ఉంటానని ఎస్పీ మలికగర్గ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ హరిబాబు,కనిగిరి యాక్సిస్ బ్యాంకు మేనేజర్ దయాకర్ పాల్గొన్నారు.

# మహిళలను లక్షాధికారులు చేయాలన్నదే ప్రధానమంత్రి ముఖ్య ఉద్దేశం

● కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్



**గోరంట్ల,కలంకౌంటర్ :** మహిళలను లక్షాధికారులు చేయాలన్నదే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య ఉద్దేశమని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పేర్కొన్నారు. గురువారం శ్రీ సత్య సాయి జిల్లాలోని గోరంట్ల మండలంలోని బాలుర హై స్కూల్ ఆవరణలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ విధానం ద్వారా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాల్లో దేశంలోని వివిధ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల లబ్ధిదారుల తో ప్రధానమంత్రి మాట్లాడారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి గోరంట్ల నందు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు కేంద్ర ప్రభుత్వాలకు సంబంధించిన స్టాల్స్ ను కేంద్ర మంత్రి తిలకించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ఫైనాన్స్ కార్యదర్శి ఎస్ఎస్ రావత్, రాష్ట్ర గృహ నిర్మాణ కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు, పెనుగొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ, ఉమ్మడి జిల్లాలో జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి మాట్లాడుతూ విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్రను ప్రధాని నరేంద్ర మోడీ 15 నవంబర్ 2023 జనజాతీయ గౌరవ్ దివస్ నాడు జార?ండ్ లోని ఖుంటి నుండి దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను నింపడానికి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ ప్రధాన పథకాల గురించి పౌరులకు తెలియజేయడం మరియు సాధికారత కల్పించడం లక్ష్యంగా దేశవ్యాప్త ఔట్రీచ్ చొరవ ఉంది. కేంద్ర ప్రభుత్వంప్రభుత్వ ప్రధాన పథకాలలో 100 శాతం సంతృప్త మైలురాళ్లు అధిగమించాలని పేర్కొన్నారు చేరుకోని వారిని చేరుకోవడం - వివిధ పథకాల కింద అర్హులైనప్పటికీ ఇప్పటివరకు ప్రయోజనం పొందని బలహీన వర్గాలను చేరుకోవడం.విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్, పీ ఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, పీఎం ఆవాస్ యోజన పీ ఎం ఉజ్వల యోజన, పీ ఎం విశ్వకర్మ, పీ ఎం కిసాన్, కిసాన్ క్రెడిట్ కార్డ్, పోషణ్ అభియాన్, జల్ సహా 10 ప్రభుత్వ పథకాలు ఈ చొరవలో అంతర్భాగంగా ఉన్నాయి పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించడానికి సంకల్పించి విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్రను ప్రారంభించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 60 రోజుల పాటు నిర్దేశించిన ఈ యాత్ర ఈ నెల 27 నుండి దేశంలోని అన్ని నియోజకవర్గాలలో నియోజకవర్గానికి 2 చొప్పున తిరుగుతాయని, విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర వాహనాలు రోజుకు రెండు పంచాయతీల చొప్పున పకడ్బందీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళా స్వయం సహాయక బృందాలకు డ్రోన్లను అందించడానికి కేంద్ర రంగ పథకం. 15,000 మంది మహిళలకు డ్రోన్లను అందించే సెంట్రల్ సెక్టార్ స్కీమ్ కు 28 నవంబర్ 2023 న కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్వయం సహాయక బృందాలు రూ. మహిళా ఎస్ హెచ్వాలను బలోపేతం చేయడానికి, వ్యవసాయ రంగంలో కొత్త సాంకేతికతలను తీసుకురావడానికి వ్యవసాయ ప్రయోజనం కోసం రైతులకు అద్దె సేవలను అందించడానికి 2024-25 నుండి 2025-26 వరకు 1261 కోట్లు. డ్రోన్ల కొనుగోలు కోసం మహిళా ఎసెహెచిలకు డ్రోన్ ఖర్చులో 80% , ఉపకరణాలు /అనుబంధ ఛార్జీలు (రూ. 8 లక్షల వరకు) కేంద్ర ఆర్థిక సహాయం అందించబడుతుంది. క్లస్టర్ లెవల్ ఫెడరేషన్ బ్యాలెన్స్ మొత్తాన్ని నేషనల్ అగ్రికల్చర్ ఇన్ఫ్రా ఫైనాన్సింగ్ ఫెసిలిటీ కింద రుణంగా పెంచవచ్చు (3% వడ్డీ రాయితీతో). డ్రోన్లను ఎగరడానికి, ఉపయోగించడానికి అవసరమైన శిక్షణ కూడా మహిళలకు అందించబడుతుంది. ఎంపిక చేసిన 1 మహిళా ఎస్ హెచ్ జీ సభ్యులు అందించబడతారు. 5 రోజుల తప్పనిసరి శిక్షణతో కూడిన 15 రోజుల శిక్షణ డ్రోన్ పైలట్ శిక్షణ, అదనపు 10-రోజులు పోషకాలు, పురుగుమందుల అప్లికేషన్ యొక్క వ్యవసాయ ప్రయోజనం కోసం శిక్షణ. ఎలక్ట్రికల్ వస్తువుల మరమ్మతులు, ఫిట్టింగ్ మెకానికల్ పనులు చేపట్టాలనే ఆసక్తి ఉన్న మరొకరికి డ్రోన్ టెక్నీషియన్/అసిస్టెంట్ గా శిక్షణ ఇవ్వబడుతుంది. డ్రోన్ కంపెనీల ద్వారా డ్రోన్లను కొనుగోలు చేయడం, డ్రోన్ల మరమ్మతులు నిర్వహణలో ఎస్ఏహెచ్ఐలు ఎదుర్కొనే ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుంటే, లీడ్ ఫర్టిలైజర్ కంపెనీలు డ్రోన్ సరఫరా చేసే కంపెనీలు ఎస్ హెచ్ఎల మధ్య వారధిగా పనిచేస్తాయని తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లాలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద 1.57 లక్షల ఇళ్ళు నిర్మాణాలు జరిగింది స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా 1.53 పనులు పూర్తి చేయడం జరిగిందని ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా జిల్లాలో 27 వేల మంది లబ్ధి పొందారని పేర్కొన్నారు. పీఎం గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కింద జిల్లాలో 15,500 మంచి లబ్ధిదారులు ఉన్నారు. ప్రధానమంత్రి మోదీ జెన్ ఔషధ కేంద్రాల ద్వారా తక్కువ ధరలకే మందుల లభిస్తాయని పేర్కొన్నారు. అనంతరం ఉజ్వల 2.0 పథకం ద్వారా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి చేతుల మీదుగా గ్యాస్ స్టౌ పంపిణీ లబ్ధిదారులకు సాయి లీల, సౌందర్య పంపిణీ చేశారు. లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు రెండు కోట్ల రూపాయలు విలువ చేసే అనంతరం పట్టణంలోని మోడీ ప్రచార రథాన్ని తిలకించారు. చౌకు ధర దుకాణాన్ని 1248003 కే సుగుణమ్మ తనిఖీ చేశారు. గుమ్మయగారిపల్లి క్రాస్ నందు చౌక ధర దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెలంపల్లి శ్రీనివాస్ చర్యలనుతీవ్రంగా ఖండిస్తున్నాం



**కడప,కలంకౌంటర్ :** విజయవాడలో కార్తీక మాసం సందర్భంగా ఆర్యవైశ్యులు వన సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసుకుంటే పోలీసులతో ఆ సమావేశాన్ని జరగకుండా ఆపు చేయడం ఎంతవరకు సమంజసమో మాజీ మంత్రి సమాధానం చెప్పాలని తెలుగుదేశం నాయకులు పడుచూరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆర్యవైశ్యులను వైఎస్ఆర్సిపి పార్టీలో బానిసలుగా చేసే విధం గాప్రవర్తించడం అత్యంత బాధాకరం అన్నారు. తెలుగుదేశం పార్టీలో అన్ని వర్గాలతో పాటు ఆర్య వైశ్యులకు సముచిత మైన స్థానం చంద్రబాబు నాయుడు కల్పిస్తే వైఎస్ఆర్ సీపీ ఆర్యవైశ్యులను అవమానం చేస్తుంది అని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో ఆర్యవైశ్య సామాజిక వర్గాన్ని గుర్తిస్తూ, 8 మందికి ఆర్యవైశ్యులకు అసెంబ్లీ టికెట్లు ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుదే అన్నారు. వెలంపల్లి శ్రీనివాసులుకి పొత్తులో భాగంగా ఎమ్మెల్యే గా గెలిపించడం జరిగింధన్నారు. అంతేకాకుండా కార్పొరేషన్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా, అనేక మందిని ఆర్యవైశ్యులను నియమించి గౌరవించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు దూండీ రాకేష్ విసిరిన సవాల్ కు సిద్ధంగా ఉండాలని తెలియజేసారు . ఈ సమావేశంలో పడుచూరి సుబ్బారావు, సంకావెంకటేశ్వర్లు, పెంజూరి శ్రీనివాసులు, పలకల సుబ్బారావు, గుడుగుంట్ల లక్ష్మయ్య, మాడిశెట్టి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు



**ఇంకొల్లు,కలంకౌంటర్ :** (బాపట్ల జిల్లా) ఇంకొల్లు మండలంలోని పావులూరు గ్రామంలో అట్టహాసంగా మాజీ మంత్రివర్యులు గాదె వెంకటరెడ్డి పుట్టినరోజు వేడుకలు మాజీ మంత్రివర్యులు గాదె వెంకటరెడ్డి పుట్టినరోజు వేడుకలు గాదె అభిమానులు సమక్షంలో స్వగ్రామం పావులూరు గ్రామంలో అట్టహాసంగా జరిగింది. అభిమానుల సమక్షంలో గాదె పుట్టినరోజు కేకును కట్ చేసి అభిమానుల శుభాకాంక్షలు అందుకున్నారు. బాపట్ల నియోజకవర్గం నుండి పలువురు అభిమానులు మాజీ మంత్రివర్యులు గాదె వెంకటరెడ్డిని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు అందజేశ్శారు, పలువురు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు ఈకార్యక్రమంలో అల్లం గోపీ కృష్ణ, జిట్టా శ్రీనివాసరావు, దోనేపూడి ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కు సంక్షేమ రథసారథి జగన్ అవసరం - పి టి ఆర్



**పొన్నలూరు,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ కు సంక్షేమ రథ సారథి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరల అవసరమని జే సి ఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతి రెడ్డి అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొండపి నియోజకవర్గ సమన్వయకర్త వరి కూటి అశోక్ బాబు నాయకత్వంలో పొన్నలూరు మండలం ముల్లమూరివారిపాలెం సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముల్లమూరివారిపాలెంలో సుమారుగా 24 కోట్ల రూపాయలతో అర్హులైన ప్రతి ఒక్కరికీ నవరత్న పథకాలు అందించిన వారికి వివరించారు. జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి లబ్ది పట్టిక (బోర్డ్ ) ను జడ్పీటిసి బెజవాడ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఎంపీపీ కొండా బత్తిన మాధవ పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ ఓ ఆర్ డి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, గోపాలరెడ్డి, ముల్లమూరి వెంకటేశ్వర్లు, సర్పంచి దగ్గుమాటి లక్ష్మీ కుమారి,యర్రమాలరావు, తానికొండ సుందరరావు, యంప్రల బాబు తానికొండ మలికార్జున సాంబయ్య దగ్గుపాటి శ్రీను సచివాలయ సారథులు పాల్గొన్నారు.

## జనసైనికుడికి చెక్కు అందజేసిన బండి రామకృష్ణ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** బందరు మండలం చిన్నాపురం పంచాయతీ వెంకటాపురం గ్రామ జనసైనికుడు పలగాని శ్రీనివాసరావు ఇటీవల ప్రమాదం బారిన పడి కాలు విరిగి చికిత్స పొంది ఉన్నారు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉండుట చేత గాయాల పాలైన వారికి 50వేల రూపాయలు పాలసీ మంజూరు అవటం జరిగింది జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బండ్రె డ్డిరామకృష్ణ,మచిలీపట్నం ఇన్చార్జి బండి రామకృష్ణ, ఇన్సూరెన్స్ పాలసీ50 వేలరూ చెక్కును బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, పెదయాదర సర్పంచ్ గల్లాతిమోతి, నెలకుర్రుసర్పంచ్ బొమ్మసాని నరేష్ జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, జిల్లా నాయకులు వంపు గడవలచౌదరి,జన్ను నాగరాజు,మోకారవి,కర్రా రామకృష్ణ, జనసేన పార్టీ మండల పట్టణ జిల్లా నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## వినికిడి సమస్య లేని కందుకూరు నియోజక వర్గం కోసం కృషి చేస్తున్నాం - నళినీ దేవి

● దరఖాస్తు దారులకు డిసెంబర్ 2న నిపుణుల చే పరీక్షలు..



**కందుకూరు, కలంకౌంటర్ :** వినికిడి సమస్య లేని కందుకూరు నియోజకవర్గం కోసం గాను రామయ్య ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్టు రామయ్య ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ ఉన్నం. నళినీ దేవి గురువారం తెలిపారు. తాను చైర్మన్ గా ఉన్న ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో గతంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందని ఆమె వెల్లడించారు కందుకూరు నియోజకవర్గానికి వినికిడి సమస్య లేని నియోజక వర్గం వలె తీర్చి దిద్దేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నట్లు నళినీ దేవి పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే కందుకూరు నియోజక వర్గ పరిధి లోగల గ్రామాలలోని ప్రజల నుంచి వినికిడి సమస్య గల వారి నుంచి దరఖాస్తులను కోరగా సుమారు 150 దరఖాస్తులు వచ్చాయనీ ఆమె అన్నారు. వినికిడి యంత్రాల కోసం ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న 150 మంది దరఖాస్తు దారులు డిసెంబర్ 2 వ తేదీ ఉదయం 9.30 గంటల కల్లా కందుకూరు పట్టణం లోని శ్రీ లక్ష్మీ తిరుమల కళ్యాణ మంటపం వద్దకు తప్పకుండా రావాలని ఆమె తెలిపారు.ఇందుకు సంబంధించి దరఖాస్తు దారులకు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే o91 85220 37395 ను సంప్రదించాలని నళినీ దేవి కోరారు. వైద్య పరీక్షల అనంతరం వినికిడి లోపం ఉన్న ప్రతి ఒక్క దరఖాస్తు దారునికి నిపుణులు సూచించిన వినికిడి యంత్రాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని రామయ్య ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ ఉన్నం నళినీ దేవి గురువారం తెలిపారు.

## అన్యాయం జరిగింది సార్ న్యాయం చేయాలని వేడుకలు...

● మా భూములకు మాకు తెలియకుండానే అధికారులు కౌలుకు ఇచ్చారంటూ ఆందోళన ● కేంద్ర రాష్ట ప్రభుత్వాలను మోసం చేస్తూ ప్రభుత్వ సొమ్ము దోపిడీ ● కీలక పాత్ర పోషించిన వైసీపీ సానుభూతి పరులు అంటూ తెదేపా పిర్యాదు ● రెడ్డిపాలెం, ముండ్లమూరి వారిపాలెం, వెంకుపాలెం, తిమ్మపాలెం గ్రామాలకు చెందిన రైతులు పిర్యాదు.



**పొన్నలూరు, కలంకౌంటర్ :** అధికార వైసీపీ పార్టీ నాయకుల లీలలు ప్రజల్లో ఆందోళనలు కలిగిస్తుందని మండల టీడీపీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు ఆరోపించారు. మండలంలోని చెరుకుర రెవెన్యూ పరిధిలో భూ యజమానులకు తెలియకుండా రెవెన్యూ అధికారులు గుర్తు తెలియని వ్యక్తులకు కౌలు రైతు కార్డులు మంజూరు చేయడం పై గురువారం తహసీల్దార్ శ్రవణ్ కుమార్ కు పిర్యాదు చేసారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద రైతుల కోసం అందించే సంక్షేమ పథకాలు అవినీతి పరుల జేబుల్లోకి వెళ్లాయని విమర్శించారు. వివరాల్లోకి వెళితే మండలంలోని చెరుకూరు, ముండ్లమూరి వారిపాలెం, వెంకుపాలెం, పై రెడ్డిపాలెం, తిమ్మపాలెం, నాగిరెడ్డి పాలెం గ్రామాలకు చెందిన రైతుల భూములు వారి ఆమోదం లేకుండానే రెవెన్యూ అధికారులు అక్రమార్కులకు కౌలు రైతు కార్డులు మంజూరు చేశారన్నారు. ఆ కౌలు రైతు కార్డులను అడ్డుపెట్టుకొని అక్రమార్కులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రైతు భరోసా, PM కిసాన్ నిధుల తోపాటు, పంట నష్టం భీమా పొందారని తెలిపారు. వాస్తవానికి భూములు ఉండీ , కౌలు కి చేస్తూ కూడా రైతు భరోసా రాలేదని మండలంలోని పలు గ్రామాల రైతులు నిత్యం ప్రభుత్వ అధికారులు చుట్టూ తిరుగుతున్న న్యాయం చేయలేదని వాపోతున్నారు. అలాంటిది ముక్కు మొఖం తెలియని వాళ్ళ ఖాతాల్లో ఇప్పటి వరకు సుమారుగా రూ. 3 కోట్ల మేర నగదు మళ్లించడం మండలంలో చర్చ కు దారితీసింది. ఈ అవినీతి కి సహకారాన్ని అందించిన రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులపై సమగ్రమైన విచారణ జరిపి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అవినీతి తతంగం అంతా చెరుకురు రెవెన్యూ పరిధిలోని వైసీపీ కి చెందిన వ్యక్తి కీలకంగా మారి, అధికారులకు తాయిలాలు, నైవేద్యాలు ముట్టచెప్పి గుట్టు చప్పుడు కాకుండా నాలుగు ఏళ్లుగా నడిపించడం పై మండల ప్రజలు అవాక్కయ్యారు. ఏది ఏమైనా అన్ని అర్హతలు ఉండి సంక్షేమ పథకాలు అందక రైతులు విత్తనాలు రాక, ఎరువులు రాక నా నా అవస్థలు పడుతున్నా... అక్రమార్కులకు మాత్రం అన్ని గడప వద్దకే అందడం పలు విమర్శలకు తావిస్తోంది. ఈ విషయమై తహశీల్దార్ శ్రవణ్ కుమార్ ని వివరణ కోరగా జరిగిన సంఘటన పూర్తిగా సచివాలయం పరిధిలో జరిగిందని, దీనిపై సమగ్ర విచారణ జరిపి దోషు లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తహశీల్దార్ కి ఫిర్యాదు చేసిన వారిలో నేలపాటి వెంకటేశ్వర్లు, తల్లపనేని మాధవ, మాజీ టీడీపీ అధ్యక్షులు మండవ ప్రసాద్, కర్ణా కోటిరెడ్డి, గుంటూరి సింగయ్య, పాల్గుడి సురేంద్ర, రైతు సంఘం అధ్యక్షులు కుంకు సురేష్ తోపాటు పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో పరస్పర సంబంధ బాంధవ్యాలు పెంచేందుకు క్రీడలు దోహదపడతాయి.. జిల్లా ఎస్ పి. వకుల్ జిందాల్




**బాపట్ల, కలంకౌంటర్ :** తల్లిదండ్రులు తమ బిడ్డలకు ఏ విషయాన్ని వివరించినా అనుభవంతోనే చెబుతారని, వారి మాటలను విద్యార్థులు నిర్లక్ష్యం చేయకుండా అందులోని వాస్తవాలను గ్రహించి వాటిని అనుసరించాలని, అది వారి ఉన్నతికి దోహద పడుతుందని బాపట్ల జిల్లా ఎస్ పి. వకుల్ జిందాల్ అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో మూడు రోజులపాటు జరిగిన ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ అంతర్భాగ మరియు అనుబంధ అంతర కళాశాలల క్రీడలు, ఆటల ప్రథమ దశ పోటీల ముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జ్ఞాన సముపార్జనకు ఇదే తగిన సమయమని, ప్రస్తుతం విద్యార్థి దశలో చదువుతో మమేకమై ఉండుట వలన, అన్నివిధాలా సంరక్షణలో ఉండటం వలన విద్యార్థులకు లోక జ్ఞానం గురించి తెలుసుకునే అవకాశం తక్కువగా ఉంటుందని, అందుకే ఈ వయసులోనే తల్లిదండ్రుల ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, లేకుంటే విద్య పూర్తైన తరువాత బాహ్య ప్రపంచంలోకి అడుగుపెట్టాక చాలా కష్టపడాల్సి వస్తుందని హితవు చెప్పారు. విద్య ఎంత ముఖ్యమో క్రీడలు, ఆటలు కూడా అంతే ముఖ్యమని, అంశం ఏదైనప్పటికీ అది విజయవంతమయ్యేందుకు తీవ్రంగా కృషి చేయాలనీ, అందుకు ముందుగా ఆ విషయాన్ని కూలంకషంగా అధ్యయనం చేయాలనీ, తద్వారా వచ్చిన జ్ఞానంతో అమలు చేయాలన్నారు. ఆ తరువాత వచ్చే ఫలితం ఎంతో సంతృప్తినిస్తుందన్నారు. దానికి తగ్గ గౌరవం సమాజంలో అప్పుడు మాత్రమే లభిస్తుందన్నారు. మానసిక వికాసాన్నిచ్చే క్రీడల్లో జట్టు స్ఫూరి ప్రధానమైనదని, కలసికట్టుగా పోరాడితే విజయం సిద్ధిస్తుందని, అయితే అందుకు కఠోర సాధన మాత్రమే కాకుండా జట్టు సభ్యులతో పరస్పర సంబంధాలు పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యాలయాల్లో క్రీడలను ప్రోత్సహించడం వెనుక ఉన్న ఉద్దేశ్యాల్లో విద్యార్థుల్లో ఒకరిపట్ల మరొకరు బాంధవ్యాలను పెంపొందించుకునే లక్ష్యం ఉందని, ఆ సత్యాన్ని విద్యార్థులు తెలుసుకుని మాత్రమే పోటీ పడాలని, అందుకే ఇక్కడ అందరూ విజేతలేనన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వం కళాశాలలో వృద్ధి చెందుతుందని, అయితే అది వారి ప్రవర్తన మీద ఆధారపడి ఉంటుందని, వారి భవిష్యత్తు ఎలా ఉండబోతుందో ఇక్కడే నిర్ణయమవుతుంది కాబట్టి క్రమశిక్షణతో మెలగడం ద్వారా భవిష్యత్తుకు చక్కని బాటలు ఇక్కడ నుండే వేసుకోవచ్చన్నారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థి ప్రశ్నించడాన్ని అలవర్చుకోవాలని, ప్రశ్నించడం, తద్వారా వచ్చే సమాధానాన్ని అర్థం చేసుకోవడం, దానిని విశ్లేషించడం ఆ తరువాత కార్యాచరణకు పూనుకోవడం చేయాలనీ, ఆలోచించి మరీ పని చేయాలనీ, ప్రాధాన్యతా క్రమాన్ని కూడా అలవరచుకొని ఆచరించాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రదానం చేసారు. ఈ కార్యక్రమానికి డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డా. పి. సాంబశివరావు అధ్యక్షత వహించగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. వి. శ్రీనివాస రావు స్వాగతోపన్యాసం చేసారు. విశ్వవిద్యాలయ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా. ఆర్. రవికాంత్ రెడ్డి క్రీడల నివేదికను సమర్పించారు. డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డా.జి.కరుణాసాగర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. పి. సుధాకర్, ఎన్.టి.ఆర్. కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అసోసియేట్ డీన్ డా. వై. రాధ, ఎన్.టి.ఆర్. కాలేజ్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అసోసియేట్ డీన్ డా.డి. డి. స్మిత్ తదితరులు గౌరవ అతిధులుగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. చివరిగా అతిథులను ఘనంగా సత్కరించారు. ఆఫీసర్ ఇంచార్జి ఆఫ్ స్టూడెంట్ యాక్టివిటీస్ డా. టి.వి. శ్రీధర్ వందన సమర్పణ చేసారు.

# కార్తీక వన సమారాధన అడ్డుకోవడం వెలంపల్లి కి ధర్మమేనా?

● కులానికి ద్రోహం చేసిన వెలంపల్లి ● తక్షణమే ఆర్యవైశ్యుల కు క్షమాపణ చెప్పాలి

● మాజీ మున్సిపల్ చైర్మన్ మోట మర్రి బాబా ప్రసాద్



**మచిలీపట్నం,కలంకౌంటర్** : కార్తీక వన సమారాధన విశిష్టత తెలియదా? మంత్రిగా చేసిన వెలంపల్లి కనీస పరిజ్ఞానం లేకుండా వున్నారా? ఆర్యవైశ్యులు అంటే అంత చులకన గా చూడటం వెనుక అధికారం ఉందని అహంకారం తో విర్రవీగుతున్నారా? కార్తీక వన సమారాధనకు రాజకీయ ముద్ర వేసి అధికారుల్ని అడ్డం పెట్టి ఆర్య వైశ్యులను కించపరిచిన వెలంపల్లి శ్రీనివాసరావు రాష్ట్రంలో వున్న ఆర్యవైశ్యులకు క్షమాపణ చెప్పాలని మాజీ మున్సిపల్ చైర్మన్ మోట మర్రి బాబా ప్రసాద్ డిమాండ్ చేశారు. కార్తీక వన సమారాధన పేరుతో వెలంపల్లి వ్యవహార శైలిని తీవ్రంగా ఖండించారు. గురువారం విలేకరుల సమావేశంలో బాబా ప్రసాద్ మాట్లాడుతూ మిగిలిన సామాజిక వర్గాల వన సమారాధన కార్యక్రమాలు అడ్డుకునే దమ్ముందా? కేవలం ఆర్యవైశ్యులు కార్యక్రమం అడ్డుకుని కుల ద్రోహిగా అందరి మనసుల్లో ముద్ర వేసుకున్న వెలంపల్లి కి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. అంగరంగ వైభవం పేరుతో అందినకాడికి దండుకున్న వారు ఎవరో ఆర్యవైశ్యులకు తెలుసన్నారు. ఆర్యవైశ్యుల శ్రమ, ఆర్థిక సాయం, ఓట్లు.. అన్ని రకాలుగా వాడుకుని బానిసలుగా చూస్తూ,కించపర్చడం వెలంపల్లి కే చెల్లిందన్నారు. మంత్రిగా ఉండి ఆర్యవైశ్యులకు చేసింది ఏమీ లేక పోగా వెన్నుపోటు రాజకీయాలు చేయడం ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఒక్క ఆర్యవైశ్య మంత్రి, ఒక్క ఆర్యవైశ్య ఎం ఎల్ సి కానీ లేకపోవడానికి వెలంపల్లి కారణం అన్నారు. ఆర్యవైశ్యులకు కనీసం గౌరవం ఇవ్వని పార్టీలో ఉంటూ ఆ లక్షణాలు పుణికి పుచ్చుకున్న వెలంపల్లి కుల ద్రోహి అని రుజువు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్యులకు గ్రామ, మండలం, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నామినేటెడ్,మున్సిపల్ చైర్మన్ లు,ఎం ఎల్ ఏ, మంత్రులు,రాజ్యసభ,పార్టీ అన్ని పదవుల్లో కూడా సముచిత స్థానం కల్పించిన విషయం గుర్తు చేస్తున్నట్లు తెలిపారు.వెలంపల్లి బదులు వెన్నుపోటు శ్రీనివాసరావు గా రూపాంతరం చెందిన విషయం ప్రతి ఒక్కరూ గమనించారని అన్నారు. ఏ అంశం గురించి ఎక్కడ ఎప్పుడు బహిరంగ చర్చకు అయినా సిద్ధంగా ఉన్నామని డూండి రాకేష్ సవాల్ కు మాజీ మున్సిపల్ చైర్మన్ మోట మర్రి బాబా ప్రసాద్ మద్దతు ప్రకటించారు.

# జనసైనికుడికి చెక్కు అందజేసిన బండి రామకృష్ణ



**మచిలీపట్నం,కలంకౌంటర్** : బందరు మండలం చిన్నాపురం పంచాయతీ వెంకటాపురం గ్రామ జనసైనికుడు పలగాని శ్రీనివాసరావు ఇటీవల ప్రమాదం బారిన పడి కాలు విరిగి చికిత్స పొంది ఉన్నారు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉండుట చేత గాయాల పాలైన వారికి 50వేల రూపాయలు పాలసీ మంజూరు అవటం జరిగింది జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బండ్రె డ్డిరామకృష్ణ, మచిలీపట్నం ఇన్చార్జి బండి రామకృష్ణ, ఇన్సూరెన్స్ పాలసీ50 వేలరూ చెక్కును బాధితునికి అందజేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, పెదయాదర సర్పంచ్ గల్లాతిమోతి, నెలకుర్రుసర్పంచ్ బొమ్మసాని నరేష్ జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, జిల్లా నాయకులు వంపు గడవలచౌదరి,జన్ను నాగరాజు,మోకారవి,కర్రా రామకృష్ణ, జనసేన పార్టీ మండల పట్టణ జిల్లా నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

# పల్నాటి వీరుల ఉత్సవాల పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ ప్రమీల బాయ్ తేజ నాయక్

**కారంపూడి (పల్నాడు జిల్లా),కలంకౌంటర్** : కారంపూడి పల్నాటి వీర్ల ఉత్సవాలను పురస్కరించుకొని మరమ్మత్తుల పనులు నిమిత్తం కారంపూడి సర్పంచ్ ప్రమీల బాయ్ తేజ నాయక్ ఆధ్వర్యంలో గురువారం టెంకాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పల్నాటి వీరుల ఉత్సవాలు ఐదు రోజులు జరుగుతున్న సందర్భంగా వచ్చే వీర చారువంతులకు, భక్తులకు, ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండాలని ఉద్దేశంతో మరమ్మతుల పనులు నిమిత్తం శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ , జడ్పీటిసి షఫీ, చిలుకూరి.చంద్రశేఖర్ రెడ్డి, పాతూరి రామిరెడ్డి, అనంతరం వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








# జన్మ చరితార్థం..

## పెద్ద దర్గాలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్

● రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో దర్గా మజర్ల వద్ద పూల చాదర్ సమర్పణ







**కడప,కలంకౌంటర్** : మత సామరస్యానికి ప్రతీకగా, మహిమాన్విత సూఫీగా వెలుగొందుతున్న.. అమీన్ పీర్ దర్గా ను సందర్శించడంతో తన జన్మ చరితార్థం అయ్యిందని, ఇది అదృష్టంగా, పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. కడప అమీన్ పీర్ (పెద్ద దర్గా) దర్గాను సందర్శించి.. ప్రభుత్వ లాంఛనాలతో పూల చద్దార్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు.. జిల్లా ఇన్చార్జి మంత్రి ఆది మూల సురేష్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీనాథ్ రెడ్డి, నగర మేయర్ సురేష్ బాబు, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, కడప నగర పాలక కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ... “మత సామరస్యానికి ప్రతీక అయిన కడప అమీన్ పీర్ దర్గాను సందర్శించడం నా అదృష్టంగా భావిస్తున్నాను” అని ఆనంద పరవశులయ్యారు. ఈ దర్గా ఖ్యాతీ, మహిమలు.. ప్రపంచ వ్యాప్తంగా పరిమళిస్తున్నాయంటే.. కులమత తేడాలు లేకుండా ప్రజలంతా ఐక్యంగా భాగస్వామ్యం కావడమే ప్రధాన కారణం అన్నారు. తాను పుట్టిన సొంత జిల్లాలో.. ఇలాంటి మహత్తరమైన, మహిమాన్వితమైన దర్గా ఉండడం అదృష్టంగా భవిస్తున్నామన్నారు. అంతకు మించి అమీన్ పీర్ దర్గాను అత్యంత భక్తిశ్రద్ధలతో ఆధారిస్తున్న జిల్లా ప్రజలు ఎంతో అదృష్టవంతులన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో.. అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందివ్వగలుగుతున్నామన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పటిష్ఠంగా అమలు చేస్తూ.. మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా, రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా మైనారిటీ ప్రజల సేవలో తరిస్తున్న.. మిత్రుడు ఎస్.బి.అంజాద్ బాషాకు అభినందనలు తెలుపుకుంటున్నామన్నారు. మధ్యాహ్నం కడప విమానాశ్రయం నుండి రోడ్డు మార్గాన అమీన్ పీర్ దర్గా ప్రాంగణానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దర్గా ప్రతినిధులు దర్గా సంప్రదాయ లాంఛనాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా పెద్ద దర్గా ప్రధాన మందిరంలోకి ముఖ్యమంత్రిని సాదరంగా పీఠాధిపతి హారిపుల్లా హుస్సేని,దర్గా కమిటీ సభ్యులు ఆహ్వానించారు. అనంతరం దర్గా సేవలో నిరంతరం పునీతులవుతున్న.. దర్గా ముజావర్లు,దర్గా కమిటీ సభ్యులను,చౌదరీ కలీఫాలను.. దర్గా పీఠాధిపతులు హజరత్ ఖ్వాజా సయ్యద్ షా ఆరీఫుల్లా హుసేనీ సాహెబ్ ముఖ్యమంత్రికి పరిచయం చేశారు. అనంతరం దర్గా పీఠాధిపతుల వారిచే “సూఫీ సర్మాస్త్ సానీ షిలాక్” సంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రికి తలపాగా (పేటా) అలంకరణ చేసి, మెడలో షేలా (కండువా), ఇలాచి (దండ) దరింప జేయడం జరిగింది. తర్వాత పీఠాధిపతులతో కలిసి ముఖ్యమంత్రి అమీన్ పీర్ దర్గా గుమ్మం ముందుకు చేరుకుని.. అక్కడి నారికేళీ రాతిపై కొబ్బరికాయ కొట్టి స్వామివారికి సమర్పించుకున్నారు. అనంతరం ముజావర్లు... పూలు, వస్త్ర చాదర్, సుగంధ పరిమళాల అత్తరుతో కూడిన తట్టను ముఖ్యమంత్రికి అందజేయగా.. ఆయన తలపై పెట్టుకుని భక్తి పరవశ్యమైన మనస్సుతో ప్రధాన దర్గాలో పలికి ప్రవేశించారు. అక్కడ పీరుల్లా మాలిక్ జీవ సమాధి వద్ద గుడ్డ చద్దార్, పూలమాల, అత్తరు సమర్పించిన అనంతరం వారు ఫాతెహా నిర్వహించి ప్రార్థనలు చేశారు. అక్కడి నుండి నేరుగా అరీఫుల్లా మాలిక్, అమీన్ స్వామి మొదలైన 16 మంది పూర్వపు పీఠాధిపతుల మజార్ల వద్దకు చేరుకుని గంధం, గుడ్డ చాదర్, పూలు సమర్పించారు. అనంతరం.. అక్కడ ఉన్న పూర్వ పీఠాధిపతుల మజార్లకు పూలు సమర్పించి గురువులచే ప్రార్థనలు చేయించారు. అక్కడి నుండి అమీన్ పీర్ దర్గా గ్రంథాలయం చేరుకున్న ముఖ్యమంత్రికి.. పీఠాధిపతుల వారు దర్గా విశిష్టత, ప్రాశస్త్యాన్ని, చారిత్రక వైభవాన్ని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆధ్వర్యంలో అమీన్ పీర్ దర్గా ప్రాంగణం అంతా.. గట్టి పోలీసు భద్రతా ఏర్పాట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. బద్వేల్ ఆర్డీవో వెంకట రమణ,డీఎస్పీ షరీఫ్,దర్గా మేనేజర్ ఎస్ఎండీ అలీఖాన్, ముజూవర్ అమీర్, దర్గా కో ఆర్డినేటర్ కుతుబుద్దీన్, హజ్ హౌస్ చైర్మన్ గౌసుల్లాజం,ఉర్దూ అకాడెమీ ఛైర్మన్ నదీమ్,వేర్ హౌస్ ఛైర్మెన్ కరీముల్లా , అహమ్మద్,స్టేట్ మైనారిటీ కమీషన్ మెంబర్ హిదియతుల్లా, నాయకులు అహమ్మద్ భాష,షేక్ ఉమేర్,సయ్యద్ జైద్, డా.సోహేల్,అఫ్జల్ ఖాన్,స్థానిక,రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, దర్గా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రకటన

కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం చిన్నాపురం గ్రామం శివారులో R.S.No 123/1 కి చెందిన 0.86 సెంట్లు మరియు R.S.No 123/2 కు చెందిన 0.86 సెంట్లు మొత్తం వెరసి 1.72 సెంట్లు. మా సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో ఉన్నటువంటి ఆస్తి వ్యవసాయమునకు అనువుగా లేనందున సంస్థ ప్రయోజనార్థం సంఘ శ్రేయస్సు దృష్ట్యా విక్రయించదలిచాము. ఇందుమూలం గా ఎల్లరకు తెలియజేస్తున్నాము.

ఇట్లు :

**శ్రీ బృందావన పుర గో సంరక్షణ సంఘం**

అధ్యక్షులు : జీ. వి. గున్నయ్య శెట్టి

కార్యదర్శి : పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వర రావు

కోశాధికారి : తమ్మన రామ మోహన రావు

మచిలీపట్నం

తేది..30-11-2023

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com